Eenadu, Hyderabad, July 30, 2010

# టీసీఎస్ ఐటీ విజ్ విజేతలు..

# కృష్ణ అఖిల్, రోహన్‌నాయుడు

నారాయణగూడ: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్వహించిన ఐటీ విజ్-2010 క్విజ్ పోటీలు గురువారం ఆసక్తికరంగా సాగాయి. కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో జాతీయ స్థాయి అంతర పాఠశాలల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో నగరంలోని సుమారు వంద పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫిట్‌జీ సైఫాబాద్ విద్యార్థులు కృష్ణ అఖిల్, రోహన్‌నాయుడులు 56 పాయింట్లతో గెలుపొందినట్లు క్విజ్ మాస్టర్ ప్రకటించారు. 55 పాయింట్లతో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్(అబిడ్స్) విద్యార్థులు సయ్యద్ ముర్తుజా హాస్మీ, బి.అషర్ రన్నరప్‌గా నిలిచారు. ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి రత్నప్రభ, టీసీఎస్ రీజినల్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ వి.రాజన్న ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు ల్యాప్‌టాప్, ఆకర్షనీయమైన జ్ఞాపికలు సొంతం చేసుకున్నారు. క్విజ్‌మాస్టర్‌గా గిరి బాలసుబ్రహ్మణ్యం వ్యవహరించారు.





బహుమతులు అందుకుంటున్న ఫిట్‌జీ (సైఫాబాద్), లిటిల్ ఫ్లవర్ హై స్కూల్(అబిడ్స్) విద్యార్థులు